ఉప్పల్ స్టేడియంలో భారత్ టీమ్ అదుర్స్

చివరి బంతుల్లో నరాలు తెగే ఉత్కంఠ

మరోసారి డీకేను కిస్ చేసిన కెప్టెన్ రోహిత్

హైదరాబాద్: ఆస్ట్రేలియా వర్సస్ టీమిండియా మూడో టి20 అంటేనే అందరికళ్లు ఒక్కసారిగా ఉప్పల్‌స్టేడియంపై పడ్డాయి. ముందునుంచి వివాదాలే అలుముకున్న ఈమ్యాచ్‌పై ఉత్కంఠ రోజురోజుకూ పెరిగింది. 30వేలమందిపట్టే స్టేడియంలో ప్రేక్షకుల హాజరుచూస్తుంటే 50వేలకుపైబడినట్లు కనిపించింది. ప్రతి సిక్స్ కొట్టిన టీమిండియా క్రికెటర్‌కు అభిమానులు జాతీయ జెండాతోను, చప్పట్లతోను తమతమ ప్రోత్సాహం ఇచ్చారు. సూర్యకుమార్ యాదవ్ దండయాత్రగాచేసిన బ్యాటింగ్, కోహ్లీ తన ఛేజింగ్‌లో చేసిన అర్థసెంచరీకి ఉప్పల్‌స్టేడియం దద్దరిల్లింది. కోహ్లీకి అచొచ్చిన స్టేడియం కావడంతో తన సత్తాచూపిస్తాడని ముందునుంచీ అంచనాలు పెరిగాయి. టికెట్ల అమ్మకంనుంచి వివాదాలే. రాష్ట్రప్రభుత్వం జోక్యం, హెచ్‌సిఎ ఛైర్మన్ అజహరుద్దీన్‌పై విమర్శల వెల్లువలతో నిండిపోయిన మూడో మ్యాచ్ భారత్ వశం కావడంతో ఈ విమర్శలన్నింటికీ చెక్‌పెట్టినట్లయింది. చివరి రెండు ఓవర్లలో 21 పరుగులు రావాల్సిన దశలో 19వ ఓవర్‌కు క్రీజులో ఉన్న హార్ధిక్ పాండ్యా తొలిబంతికి సిక్స్ కొట్టి సమీకరణం కాస్తా కరిగించాడు. రెండో బంతికి సింగిల్‌మాత్రమే వచ్చింది. కోహ్లీ అయితే వరుసగా 3,4వ బంతులు డాట్‌బాల్స్ చేయడం తర్వాత ఐదో బంతికి రెండుపరుగులు, చివరి బంతికి ఒక్కపరుగుచేసాడు. అయినా కూడా అర్థసెంచరీని అధిగమించాడు. చివరి ఓవర్‌లోభారత్ గెలుపుకోసం 11 పరుగులు కావాల్సి వచ్చింది. డేనియల్‌సామ్స్ వేసిన 20వ ఓవర్ తొలి బంతికి కోహ్లీ సిక్స్ బాదడంతో ఒక్కసారిగా మ్యాచ్ మారిపోయింది. ఐదు బంతుల్లో ఐదుపరుగులు కావాల్సి వచ్చింది. అయితే రెండో బంతికి కోహ్లీ క్యాచ్‌ఔట్ అయ్యాడు. మళ్లీ ఉత్కంఠ పతాకస్థాయికి చేరింది. మ్యాచ్‌ఫినిషర్‌గా క్రీజులోకి వచ్చిన దినేకె సింగిల్ తీసాడు. మూడో బంతికి హార్ధిక్ ఒక బంతి డాట్‌చేయడంతో రెండు బంతుల్లో నాలుగుపరుగులు అవసరం అయింది. ఐదో బంతికి హార్ధిక్ కట్‌షాట్ ఆడితే బంతి బ్యాక్‌సైడ్ ఫోర్‌కు వెళ్లింది. దీనితో టీమిండియా మరో బాల్ మిగిలి ఉండగానే విజయాన్ని సొంతంచేసుకుంది. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. టాస్ సమయంలో హైదరాబాద్ ఫాన్స్ ఒకరేంజిలో హడావిడిచేసారు. ఇక ఈ మ్యాచ్‌లో అక్సర్‌పటేల్ తన ప్రతాపం మరోసారిచూపించాడు. ఫీల్డింగ్‌లో అయితే ఆతడు అద్భుత రనౌట్‌చేసాడు. ఆతని దెబ్బకు మాక్స్‌వెల్ 11 బంతుల్లో ఆరుపరుగులకే వెనుదిరిగాడు. ఎనిమిదవ ఓవర్ చాహల్‌బౌలింగ్‌కు వచ్చాడు. ఆ ఓవర్ నాలుగోబంతిని మాక్స్‌వెల్ ఫైన్‌లెగ్‌దిశగా బాదాడు. బౌండరీవద్ద అద్భుతంగా బాల్ అందుకున్న అక్షర్‌పటేల్ ఏమాత్రం ఆలశ్యంచేయకుండాస్ట్రైకర్‌ఎండ్‌వైపు బాల్ విసిరాడు. అయితే రెండోరన్‌కోసం చూస్తున్న మ్యాక్సీ ఆబంతినేరుగా వికెట్లను తాకుతుందని ఊహించలేదు. అందుకే డైవ్ దూకలేదు. ఇక దినేశ్‌కార్తీక్‌సైతం తొలుత గ్లోవ్స్ వికెట్లకు తాకించడంతో ఒక బెయిల్‌ముందే లేచింది. అయితే బాల్‌నేరుగావచ్చి వికెట్లను తాకడంతో రెండోబెయిల్‌కూడా లేచింది. దీనితో అంపైర్ ఔట్ ఇచ్చాడు. అంతే ఒక్కసారిగా ఉప్పల్‌స్టేడియం గ్యాలరీలు హోరెత్తిపోయాయి. మాక్సీ ఒక్కసారిగా ఈ పరిణామానికి ఖంగుతిన్నాడు. ఈ ఔట్ తర్వాత రోహిత్‌మరోసారి డికెతో సరదా ఫీట్‌చేసాడు. కీపర్ దినేశ్‌కార్తీక్‌ముందే గ్లోవ్స్ వికెట్లు తాకించడంపై కాస్త సీరియస్ అయినట్లు కనిపించినా తర్వాత ఔట్ అని స్టేడియం డిస్‌ప్లేపై కనిపించగానే వెంటనే నవ్వుకుటూ వచ్చి డీకే హెల్మట్‌ను ముద్దాడాడు. రీప్లేలో ఈ విజువల్‌కనిపించడం ఆసక్తికరంగా మారింది. ఇక మ్యాచ్లఓ రవీంద్రజడేజా లేని లోటును అక్షర్‌పటేల్ అటు బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లోను భర్తీచేసాడనే చెప్పాలి. ఇక మ్యాచ్‌పరంగాచూస్తే ఆసీస్‌కు మంచి బోణీ దక్కింది. కామెరూన్‌గ్రీన్ 52పరుగులుచేసాడు. 21 బంతుల్లో ఏడుఫోర్లు, మూడు సిక్సర్లు ఎడాపెడా సిక్సలు బాది దంచికొట్టాడు. ఆతడి విధ్వంసానికి భువీ, బుమ్రాకూడా తేలిపోయారు. భువనేశ్వర్ తెలివైన బంతితో ఆతడిని ఔటుచేయడంతో ఆసీస్‌కు బ్రేక్‌పడింది. ఇక ఆరోన్‌ఫించ్ ఏడు, స్టీవ్‌స్మిత్ తొమ్మిది, మాక్స్‌వెల్ ఆరుపరుగులతో పూర్తిగా నిరాశపరిచారు. అక్షర్‌పటేల్; చాహల్‌లు తలా ఒక వికెట్‌తీసారు. ఇక టి20ల్లో భారత్‌కు అత్యధిక విజయాలు అందించిన కెప్టెన్లలో రోహిత్‌శర్మ 33 విక్టరీలతో రెండోస్థానానికి చేరాడు. విరాట్‌కోహ్లీ 32 విక్టరీలను రోహిత్ అధిగమించాడు. టాప్‌ప్లేస్‌మాత్రం మిస్టర్ కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోనీదే. ధోనీ 42 విక్టరీలతో సింహభాగంలో ఉన్నాడు. 2021 తర్వాత భారత్ 14 మ్యాచ్‌ల్లో ఛేదనచేస్తే 13 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఆస్ట్రేలియాపై ఇది నాలుగో రన్‌ఛేజ్. 187/4 పరుగులుచేసింది. అంతకుముందురాజ్‌కోట్‌లో 2013లో జరిగిన మ్యాచ్‌లో 202 పరుగులు, సిడ్నీలో 2016లో జరిగినమ్యాచ్‌లో 198 పరుగులు, సిడ్నీలోనే 2020లో 195 పరుగులతో భారత్ ఆస్ట్రేలియాను ఛేదించింది.

టి20 ఫైనల్ మ్యాచ్‌పై బెట్టింగ్‌ల జోరు

హైదరాబాద్: భారత్ ఆస్ట్రేలియా మధ్య కీలకమైన మూడో టి20 హైదరాబాద్‌లో జరుగుతున్న మ్యాచ్‌పై జోరుగా బెట్టింగ్‌లు సాగాయి. బాల్‌టూ బాల్, ప్రతిరన్‌కు, వికెట్‌కు బుకీలు బెట్టింగ్‌కదుతున్నట్లు పోలీస్‌నిఘాలో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధిస్తుందని భారీ బెట్టింగ్‌లు పెడుతున్నారు. రూ.వెయ్యినుంచి రూ.లక్షవరకూ బెట్టింగ్‌జరుగుతున్నట్లు సమాచారం. బుకీలు, మినీ బుకీలుగా రెండురకాల బెట్టింగులు వెలుగులోకి వచ్చాయి. అదేవిధంగా ఆన్‌లైన్‌లో లక్షలమంది బెట్టింగ్ కాస్తున్నారు. ఈనేపథ్యంలో బెట్టింగ్ రాయుళ్లపై ఎస్‌ఒటి పోలీసులు ప్రత్యేకనిఘా పెట్టారు. టాస్‌గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో ఆస్ట్రేలియా ప్రస్తుతం ఆరువికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. 20 ఓవర్ల మ్యాచ్‌లో ఇప్పటికే 18ఓవర్లు దాటేయడంతో బుకీల బెట్టింగ్‌లు కూడా పతాకస్థాయిలో కొనసాగుతుండటం గమనార్హం. వీటిపై ఇపుడు ఎస్‌ఒటి పోలీసులు అత్యంత నిఘా ఉంచినప్పటికీ అత్యంత గోప్యంగా ఈ బెట్టింగ్‌లు సాగుతున్నట్లు సమాచారం.

20 యేళ్ల క్రికెట్‌జీవితం ఎంతో తృప్తినిచ్చింది

రిటైర్మెంట్ తర్వాత మహిళాపేసర్ ఝులన్‌గోస్వామి

లండన్: ఈరోజుతో నా క్రికెట్ ప్రయాణం చివరికి వచ్చిందని, ప్రతి జర్నీకి ముగింపుఉన్నట్లే తాను కూడా అన్న రాకల క్రికెట్‌లనుంచి రిటైర్మెంట్‌ప్రకటించానని ఝులన్‌గోస్వామి ఉద్వేగపూరితంగా పోస్టుచేసింది. 20 ఏళ్లకుపైగా సాగిన నా క్రికెట్‌ప్రయాణం ఈరోజుతో ముగిసిందని, ఈ ప్రయాణం నాకు అత్యంత సంతృప్తికరంగా ఉందని, ఎంతో ఉల్లాసంగా, థ్రిల్లింగ్‌గా ఉందని, రెండు దశాబ్దాలకుపైగా భారత జెర్సీని ధరించి శక్తిమేరకు నాదేశ జట్టుకుసేవచేసిన ఘనత నాకు దక్కిందని మ్యాచ్‌కు ముందు జాతీయ గీతం విన్న ప్రతిసారి నాకు అంతులేని గర్వం కలుగు తుందని గోస్వామి తన సందేశంలో వెల్లడించింది. 20ఏళ్లుగా క్రికెట్ నాకు అనేక బహుమతులిచ్చిందని, నిస్సందేహంగా క్రికెట్ గొప్ప ఉత్తమమైన క్రీడ అని వెల్లడించింది. తానుకలిసిన వ్యక్తులు, నాస్నేహితులు, నాప్రత్యర్థులు, సహచరులు, నేను ఇంటరాక్ట్‌చేసిన జర్నలిస్టులు, మ్యాచ్ అధికారులు బోర్డు అదికారులు ఇలా అందరితో అటాచ్‌మెంట్ ఏర్పడింది. 1997లో ఈడెన్‌గార్డెన్స్‌లో మహిళల ప్రపంచకప్ ఫైనల్‌ను వీక్షించినపుడు భారత్‌తరపున ఆడాలని కలలు గన్నానని, ఆకలనెరవేరి 20 ఏళ్లు కొనసాగిందని ఆమె పేర్కొంది. బిసిసిఐకి, క్రికెట్ అసోసియేషన్ బెంగాల్, మహిళాక్రికెట్ ఇండియా, ఎయిర్ ఇండియా అధికారులందరికీ ఆమె పేరుపేరునా ధన్యవాదాలు తెలిపింది.

బిసిసిఐ పాలకవర్గ ఎన్నికలకు నోటిఫికేషన్

ముంబయి: భారతక్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ)కు ఎన్నికల సీజన్ వచ్చేసింది. బిసిసిఐ పాలకవర్గ పదవుల ఎన్నికకోసం షెడ్యూలును విడుదలచేసారు. రాష్ట్ర సంఘాలకు బిసిసిఐ నోటిఫికేషన్ పంపించింది. బిసిసిఐ నోటిఫికేషన్‌ప్రకారం రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం ఇచ్చేందుకు దరఖాస్తులు ఈనెల 24నుంచి అక్టోబరు 4వ తేదీలోపు పంపించాల్సి ఉంటుంది. అక్టోబరు ఐదవ తేదీ ముసాయిదా ఎన్నికల జాబితానుప్రకటిస్తారు. అభ్యంతరాలను అక్టోబరు ఆరు ఏడు తేదీల్లో అందచేయాలి. అక్టోబరు పదవ తేదీ అభ్యంతరాలనుపరిశీలించి తుదివిడత ఓటర్ల జాబితాలను విడుదలచేస్తారు. ఇక బిసిసిఐలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికలు జరుగుతాయి.రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహించే ప్రతినిదులు వీరిని ఎన్నుకుంటారు. అక్టోబరు 11,12తేదీల్లో బిసిసిఐలోని కీలకపదవులకు పోటీపడే అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేయాలి. దరఖాస్తులను 13వ తేదీ పరిశీలనచేసి అదేరోజు అర్హులైన అభ్యర్థులనుప్రకటిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు 14వ తేదీ కాగా పోటీలో నిలిచే అభ్యర్థుల తుదిజాబితాను 15వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు వెల్లడిస్తారు. 18వ తేదీ ఎన్నికలునిర్వహించి అదేరోజు ఫలితాలనువెల్లడిస్తారు. ప్రస్తుత బిసిసిఐ అధ్యక్షుడిగా సౌరభ్ గంగూలీ, కార్యదర్శిగా జైషాలున్నారు. ఐసిసి ఛైర్మన్‌పదవిని చేపట్టే అవకాశం గంగూలీకి వచ్చే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో జైషా బిసిసిఐ అధ్యక్షుడుగా పోటీచేసే అవకాశం ఉంది. అలా కానిపక్షంలోమరోసారి గంగూలీయే బిసిసిఐ అధ్యక్షుడుగా పదవి చేపడితే జైషా కార్యదర్శిగా బరిలోకి దిగుతారు. వరుసగా రెండుసార్లు బిసిసిఐ పదవులను చేపట్టవచ్చని ఇటీవలే సుప్రీంకోర్టు తీర్పునిచ్చినసంగతి తెలిసిందే.

హైదరాబాద్‌కు వచ్చేసిన ఫార్ములా ఇరేసింగ్ కార్!

హైదరాబాద్: దేశంలో మొట్టమొదటిసారి ఫార్ములా ఈకార్‌రేసింగ్‌రపపంచ ఛాంపియన్‌షిప్‌కు హైదరాబాద్ కేంద్రం అవుతోంది. గతంలోనే రాష్ట్ర సర్కారు ఫార్ములా ఇ వరల్డ్‌ఛాంపియన్‌షిప్ర్ పతినిదులతో ఒప్పందంచేసుకుంది. ఎలక్రిక్‌కార్ల రేసింగ్‌లో సింగిల్‌సీటర్‌కారును ఈరేసింగ్‌లో వినియోగిస్తారు. భారత్‌లో విద్యుత్‌కార్లమధ్య ఫార్ములారేసింగ్ నిర్వహించడం ఇదే తొలిసారి. న్యూయార్క్, లండన్, బెర్లిన్, రోమ్, సియోల్‌లలో మాత్రమే ఈఫార్ములా ఇరేసింగ్‌లు నడుస్తున్నాయి. వాటిసరసన ఇపుడు హైదరాబాద్‌కూడాచేరింది. పునరుత్పత్తి విద్యుత్‌కంపెనీ గ్రీన్‌కో సహకారంతో తెలంగాణ సర్కారు ఫార్ములా:ఈ రేసింగ్ నిర్వహిస్తోంది. 2023 ఫిబ్రవరి 11వ తేదీ ఈ కార్‌రేసింగ్ జరుగుతుంది. హుస్సేన్ సాగర్‌చుట్టూ 2.3 కిలోమీటర్ల సర్క్యూట్ ఓవర్‌లకింగ్‌పై ప్రత్యేకంగా రేసింగ్‌ట్రాక్ నిర్మించే ప్రతిపాదనలు అమలుకు వస్తున్నాయి. హుసేన్‌సాగర్, లుంబినిపార్కు, ఎన్టీఆర్‌పార్కు, సంజీవయ్యపార్కుమీదుగా ఈట్రాక్ వేస్తారు. తొలిదశలో హస్సేన్‌సాగర్‌వద్ద ఈరేస్ నిర్వహిస్తుంది. తర్వాత నగరశివార్లకు తరలిస్తారు. వచ్చే ఏడాదిజరిగే ఫార్ములా ఇ రేసింగ్‌కు సంబంధించిన కారు హైదరాబాద్ నగరానికి వచ్చింది. దీన్ని సందర్శించేందుకు రేసింగ్ అభిమానులు వందల సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. బందోబస్తుమధ్య సురక్షితప్రాంతానికి ఈ రేసింగ్‌కారును తరలించారు.

ఇండస్ ఇండ్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

ముంబై, సెప్టెంబరు 25: ప్రైవేట్ రంగ బ్యాంకు ఇండస్ ఇండ్ బ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్ దారులకు గుడ్‌న్యూస్ అందించింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటిం చింది. బ్యాంకు ఒక రూపాయి నుంచి 5 కోట్ల డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 7 రోజుల నుంచి 61 నెలల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఒకటి నుంచి 5 కోట్ల వరకు బ్యాంకు 4.00శాతం నుంచి 6.65శాతం వరకు వడ్డీ రేటును అందిస్తోంది. 7 నుంచి 14 రోజుల ఎఫ్‌డి 4శాతం, 15 నుంచి 30 రోజుల వరకు 4.10శాతం, 31 నుంచి 45రోజుల ఎఫ్‌డిపై 4.35శాతం వడ్డీ అందిస్తోంది. 46-60రోజుల ఎఫ్‌డిపై 4.45 శాతం ఇస్తోంది. 61-90 రోజుల ఎఫ్‌డిపై 4.6 శాతం వడ్డీ ఇస్తున్నారు. 91-120 రోజు ల ఎఫ్‌డి 5.15 శాతం, 121-180 రోజుల ఎఫ్‌డిలపై 5.25శాతం వడ్డీ వస్తోంది. 181-210 రోజుల ఎఫ్‌డిపై 5.40శాతం వడ్డీ ఇస్తోంది. 211-269 రోజుల ఎఫ్‌డిపై 5.55 శాతం వడ్డీని ఇస్తున్నారు. 270-354 రోజుల ఎఫ్‌డి 5.90శాతం వడ్డీ ఇస్తోంది. 355-364 రోజుల ఎఫ్‌డిపై 6.15శాతం, ఒక శాతం నుంచి ఒక సంవత్సరం 6 నెలల ఎఫ్‌డి పై 6.40శాతం వడ్డీ ఇస్తున్నారు. ఒక సంవత్స రం 6 నెలల నుంచి ఒక సంవత్సరం 7నెలల ఎఫ్‌డిలపై 7శాతం వడ్డీ ఇస్తున్నారు. ఒక సంవత్సరం ఏడు నెలల నుంచి 2 సంవత్సరాల ఎఫ్‌డిపై 7శాతం వడ్డీని చెల్లిస్తుంది. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుం డడంతో ప్రపంచ రిజర్వ్ బ్యాంకులు వడ్డీరేట్లను పెంచుతున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపోరేటును నిరంతరం పెంచుతోంది. మే, జూన్, ఆగస్టు నెలల్లో బ్యాంకు రెపో రేటును 4శాతం నుంచి 5.40 శాతానికి పెంచింది. దీని కారణంగా ఎఫ్‌డి రేట్లు, పొదుపు ఖాతాలు, ఆర్‌డి రేట్లు నిరంతరం పెరుగుతున్నాయి.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	112
డ్రెస్స్‌డ్	(Dressed)	134
విత్ స్కిన్	(with skin)	194
స్కిన్‌లెస్	(Skinless)	261

వాణిజ్యం

పేజ్ ఇండస్ట్రీస్ భారీ రిటర్న్‌లు

ముంబై, సెప్టెంబరు 25: సాధారణంగా తక్కు వ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని ప్రతీ ఒక్కరికీ ఉంటుంది. ఇక ఇదే అదునుగా చాలా మంది షేర్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అయితే షేర్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్స్ అనేవి రిస్కులకు లోబడి ఉంటాయి. అన్నింటా అవగాహన ఉండి జాగ్రత్తగా ఇన్వెస్ట్ చేస్తే, తక్కువ సమయంలో ఎక్కువ రిటర్న్స్ పొందవచ్చు. ఇందుకు సరైన ఆప్షన్ మల్టీబ్యాగర్ స్టాక్స్. అలాంటిదే పేజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. ఈ కంపెనీ స్టాక్స్ 15 యేళ్లలో ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించిం ది. అంతేకాకుండా షేర్ మార్కెట్లో అంచలంచలుగా తన వాల్యూ పెంచుకుంటూ చరిత్ర సృష్టించింది. నాడు ఈ కంపెనీ విలువ రూ.300. అయితే ఇప్పుడు రూ.50వేలు దాటింది. 2007లో పేజ్ ఇండస్ట్రీస్ షేర్ ధర రూ.271.80. ఆ తర్వాత ఈ విలువ పెరుగుతూ పోయింది. సరిగ్గా ఏడేళ్లకు ఈ షేరు ధర రూ.10వేలకు చేరింది. అయితే మరో మూడేళ్లలో రూ.20వేలు దాటింది. ఇక 2018లో తొలిసారిగా రూ.30వేలు దాటింది. అక్కడ నుంచి కొద్దికాలం పాటు మళ్లీ డౌన్ ఫాల్ చూసింది. అయితే కరోనా టైంలో మరోసారి పెరిగింది. 2021వ సంవత్సరం ఆఖరికి రూ.40వేల మార్క్ దాటింది. ఇక ఇప్పుడు అంటే 2022 సెప్టెంబర్‌లో ఈ షేరు విలువ రూ.50,850గా ఉంది. పేజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేర్ అత్యధిక ధర రూ.51,600. అత్యల్ప ధర రూ.31,565గా ఉంది. కాగా సరిగ్గా 15యేళ్ల క్రితం ఈ కంపెనీకి సంబంధించిన 100 షేర్లు రూ.300 చొప్పున కొనుగోలు చేసి ఉంటే ఇప్పుడు వాటి విలువ సుమారు రూ.50లక్షలు ఉండొచ్చు.

ఇంటర్నెట్ లేకుండానే యుపిఐ పేమెంట్స్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ప్రస్తుత డిజిటల్ యుగం లో దేశవ్యాప్తంగా యుపిఐ పేమెంట్స్ భారీగా పెరిగాయి. అరచేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్‌తో అంద రూ ఆర్థిక చెల్లింపులను సులభంగా చేస్తున్నారు. ఈ తరుణంలో యుపిఐ చెల్లింపులలో తలెత్తు తున్న అసౌకర్యాలకు చెక్ పెట్టేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సన్నాహాలు చేస్తుంది. ముఖ్యంగా ఇంటర్నెట్‌లో తలెత్తుతున్న సమస్యలతో వినియోగదారులు చెల్లింపుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అయితే ఇంటర్నెట్ లేకుండా డిజిటల్ చెల్లిఒంపులను ప్రారంభించేం దుకు యుపిఐ లైట్ కోసం నెలల తరబడి నిరీక్షణ తాజాగా ముగిసింది. కొనిన్ర నెలల క్రితం, ఆర్‌బిఐ ఇంటర్నెట్ లేని ఫీచర్ ఫోన్‌ల కోసం యుపిఐ కొత్త వెర్షన్ యుపిఐ 123 పేని ప్రారంభించింది. ఇప్పుడు సెంట్రల్ బ్యాంకు కూడా యుపిఐ లైట్ ఫీచర్‌ను ప్రారంభించింది. ఇది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులను ఇంటర్నెట్ లేకుండా లావాదేవీలు చేయడానికి వీలు కల్పి స్తుంది. దీనితో ఇప్పుడు అలాంటి వినియోగ దారులు స్మార్ట్‌ఫోన్‌ను కలిగి ఉన్నా, ఇంటర్నెట్ లేకుండా యుపిఐతో లావాదేవీలు చేయగలుగుతా రు. ఈ చర్య ఆర్థిక చేరికకు ఊతమిస్తుందని రిజర్వ్ బ్యాంకు అభిప్రాయపడింది. యుపిఐ లైట్ పీక్ టైమ్‌లో మాత్రమే కాకుండా డౌన్ టైమ్‌లో కూడా ఇంట ర్నెట్ లేకుండా లావా దేవీలు చేయ డానికి అనుమతి స్తుంది. ఇది యుపిఐ లాగా పనిచేస్తుంది. దాని కంటే సరళమైనది, వేగవంతమైనది. యుపిఐ నేరుగా బ్యాంక్ ఖాతాను యాక్సెస్ చేస్తుంది. ఖాతా నుంచే డబ్బును పంపుతుంది. అయితే యుపిఐ లైట్ అనేది ఆన్-డివైస్ వాలెట్ లాంటిది. ఈ వాలెట్‌లో వినియోగదారులు ముందు గానే నిధులను జమచేయ వచ్చు. ఆ డబ్బుతో లావాదేవీల ను చేయవచ్చు. డబ్బు పంపడానికి ఇంటర్నెట్ అవసరం లేదు. ఇది వాలెట్‌లా పనిచేస్తుంది కావున, ముందుగా ఇంటర్నెట్‌కి కనెక్ట్ అయ్యి అందులో డబ్బును జమచేయాలి. ఆ తర్వాత మీరు ఏ సందర్భంలో నైనా యుపిఐ లైట్ వాలెట్‌తో లావాదేవీలు చేయగలుగుతారు. అయితే డబ్బు పంపే వ్యక్తికి తప్పనిసరిగా ఇంటర్నెట్ ఉండాలి. లేకపోతే డబ్బు అతనికి వెంటనే ట్రాన్స్‌ఫర్ కాదు. తర్వాత ఆ వ్యక్తి ఆన్‌లైన్‌లో ఉన్నప్పుడల్లా అంటే అతని ఇంటర్నె ట్ పనిచేయడం ప్రారంభించినప్పుడు, అతనికి డబ్బు ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఎన్‌పిసిఐ ప్రస్తు తం యుపిఐ లైట్‌ని మరింత మెరుగ్గా చేయడానికి పని చేస్తోంది.

బ్లాక్‌స్టోన్‌కి 234 మిలియన్ డాలర్లు చెల్లించిన బైజూస్

బెంగళూరు, సెప్టెంబరు 25: ఆకాష్ ఎడ్యుకేషనల్‌ను కొనుగోలు చేయడానికి 950 మిలియన్ డాలర్ల ఒప్పందంలో భాగంగా ప్రైవేట్ ఈక్విటీ సంస్థ బ్లాక్‌స్టోన్‌కి బైజూస్ 234 మిలియన్ డాలర్లు చెల్లించింది. బైజూన్, ఏప్రిల్ 2021లో బ్లాక్‌స్టోన్‌లో దాదాపు 38 శాతం వాటా కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం లో భాగంగా చివరి లావాదేవీ జరిగి నట్లు సంబంధిత వర్గాలు తెలి పాయి. టైగర్ గ్లోబల్ సపోర్ట్ గల బైజూన్ గత 18 నెలల్లో ఆకాశ్ లెర్నింగ్, యుఎస్ ఆధారిత ఎపిక్ 500 మిలియన్ డాలర్లు, ఇతర సంస్థల ను కొనుగోలు చేయ డానికి మొత్తం దాదాపు 2.5 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేసింది. మార్చి 2021తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి బైజూస్ నష్టాలు రూ.4,588.75 కోట్లకు చేరుకు న్నాయి. కంపెనీ మొత్తం ఖర్చులు 2020 ఆర్థిక సంవత్సరంలో రూ.2,873.34 కోట్ల నుంచి 2021లో రూ.7,027.47 కోట్లుగా ఉన్నాయి. ఖర్చులలో ఎక్కువ భాగం దాని వ్యాపార ప్రమోషన్‌ల కోసం వెచ్చించింది. మహమ్మారి సమయంలో ఆన్‌లైన్ లెర్నింగ్ పట్ల డిమాండ్ పెరగడంతో కంపెనీ పెద్ద లబ్ధిదారుగా ఉంది. సెక్వోయా కేపిటల్, చాన్ జుకర్‌బర్గ్ ఇనిషి యేటివ్‌తో సహా కొన్ని అతిపెద్ద వెంచర్ కేపి టల్ ఫండ్‌లు, ఫైనాన్షియల్ నుంచి భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. కంపెనీ పేర్కొన్న వివరాల ప్రకారం సంస్థ 2022లో దాదాపు రూ.10వేల కోట్ల స్థూల ఆదాయాలను ఆర్జించింది. వీటిలో 4,530 కోట్ల రూపాయలు ఏప్రిల్-జులై కాలంలో వచ్చాయి. ఆకాష్, హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ గ్రేట్ లెర్నింగ్ తమ ఆదాయాలను పెంచాయని కంపెనీ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA